

2 లో

## ప్రభుత్వ సేవలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జులై : 20 శనివారం సంపుటి : 28 సంచిక : 173


# తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు

### - కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఆర్డీవో



అగ్ని న్యూస్, కనిగిరి : తహసీల్దార్ కార్యాలయాలు, సచివాలయాలను కనిగిరి ఆర్ డి ఓ జాన్ ఎర్విన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పొదిలి, కొనకనమెట్ల తహసీల్దారు కార్యాలయాలను, మండలాల్లోని సచివాలయాలను తనిఖీ చేసిన ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సిబ్బంది సర్టిఫికెట్ల విషయంలో ఎప్పటి కప్పుడు పనిచేయాలని,కార్యాలయాలకు వచ్చిన ప్రతి 2 లో

# 28 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### - కారుతో సహా ముగ్గురు అరెస్టు




అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలో 28 ఎర్రచందనం దుంగలతో పాటు, ఒక కారును స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనలమేరకు కడప సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులు కు చెందిన ఆర్ఎస్ఐ నరేష్ టీమ్, అటవీ 2 లో

## తాగు నీరు.. విద్యుత్ సరఫరా పై మండల సర్వసభ్య సమావేశంలో వాడీ వేడి చర్చ





అగ్ని న్యూస్,మార్కాపురం: మండలం లో ప్రజలకు తాగు నీరు, గ్రామాల్లో విద్యుత్ సరఫరా లో ఆటంకాలు లేకుండా చూడాలని పలువురు సర్పంచులు, ఎంపీటీసీ లు మండల అధికారులను కోరారు. ఎంపీపీ బండి లక్ష్మీదేవి అధ్యక్షతన శుక్రవారం మార్కాపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులు పాల్గొన్నారు . ఈ సమావేశంలో అజెండా లోని అంశాలపై చర్చించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని సర్పంచ్ లు పేర్కొన్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేయాలని ఎంపీపీ బండి లక్ష్మీదేవి ఆదేశించారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని ఎంపీపీ బండి లక్ష్మీదేవి, ఎంపీడీవో తోట చందన లు సభ్యులకు,సర్పంచులకు తెలిపారు.గ్రామాల్లో గల సమస్యలను ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు వివరించారు. అజెండా ప్రకారం ఆయా శాఖల మండల స్థాయి అధికారులు ఆయా శాఖల పరిస్థితులను సభ్యులకు వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రతి సమస్య పై అందరి సహకారంతో పరిష్కరించుకుందామని ఎంపీడీవో తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ నారు బాపన రెడ్డి కూడా పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి



- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ను కోరిన గూడూరి

అగ్ని న్యూస్,ఒంగోలు: పశ్చిమ ప్రాంతమైన యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ను 2 లో

## ప్రభుత్వ సేవలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు: జిల్లాలో  వివిధ కార్యక్రమాల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సేవలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరెట్ లోని తన ఛాంబర్ లో రిజిస్ట్రేషన్, కమర్షియల్ టాక్స్, ట్రెజరీ, ఆడిట్, ఎండోమెంట్స్ శాఖల అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు.

## తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు

మొదటి పేజీ తరువాయి

ఒక్కరికి  సమస్యలు పరిష్కరించే దిశగా  పనిచేయాలని సిబ్బందికి సూచించారు.తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించనని రెండు మండలాలసిబ్బందిని హెచ్చరించారు.ఆకస్మిక తనిఖీలో  కనిగిరి ఆర్డీఓ  వెంట ఉన్న  పొదిలి, కొనకనమిట్ల, తహసిల్దార్లు షేక్ మహమ్మద్ జియా, షేక్ సాజిదా, పొదిలి ఆర్ ఐ  కిలారి సుబ్బారావు, విఆర్ఓలు ఉన్నారు.

## 28 ఎర్రచందనం  దుంగలు స్వాధీనం

మొదటి పేజీ తరువాయి

సిబ్బంది సహకారంతో గురువారంప్రకాశం జిల్లా కొమరోలు మండలం వైపు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు తనిఖీ చేసుకుని వెళ్లారు.అర్ధరాత్రి ప్రకాశం టెరిటోరియల్ ఫారెస్టు డివిజన్ బేస్తవారి పేటరేంజి తాటిచెర్ల సెక్షన్, నల్లకుంట్ల బీటు పరిధిలోని అక్కపల్లి చెరువు చేరుకున్నారు.అక్కడ ఒక కారు నిలిచి ఉండగా,అందులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు. దీంతో వారిని టాస్క్ ఫోర్సు సిబ్బంది చుట్టు ముట్టగా, వారు వాహనం వదిలి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే వారిని వెంబడించి ముగ్గురిని పట్టుకోగలిగారు. కింద 11 దుంగలు,కారులో 17 దుంగలు లభించాయి.  వాటిని స్వాధీనం చేసుకుని, ముగ్గురిని అరెస్టు చేశారు. వారిని ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్ కు చెందిన పేరం రామరాజు (44), సంచర్ల పంచాయితీ రామేశ్వరం గ్రామానికి చెందిన రాచకొండ రామయ్య (25), క్రిష్ణంశెట్టిపల్లి షేక్ ఖాసిం (43)లుగా గుర్తించారు. పేరం రామరాజు అనే వ్యక్తికి తమిళనాడుకు చెందిన స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తెలిసింది. ఈ కేసును తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో నమోదు చేయగా, సీఐ సురేష్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.


## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

మొదటి పేజీ తరువాయి

యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ కు అభినందనలు తెలియజేశారు.నియోజకవర్గంలోని అనేక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ముఖ్యంగా యర్రగొండపాలెం నియోజకవర్గం లోని తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత కొన్ని సంవత్సరాల నుండి పరిష్కారం కానీ నియోజకవర్గ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రకాశం జిల్లా ఎస్పీ  ఏ ఆర్ దామోదర్ ని  వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో శాంతి భద్రతలు, పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## జరుగుమల్లి కేంద్రంగా బరి తెగిస్తున్న  ఇసుక మాఫియా



అగ్ని న్యూస్, ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని చేపట్టిన చర్యలను బేఖాతర్ చేస్తూ కొండపి నియోజకవర్గం లో ఇసుకాసురులు బరి తెగించి ఇసుక అక్రమ రవాణా చెలామణి చేస్టున్నారు అని చెప్పడం లో అతిశయోక్తి లేదు. ప్రభుత్వ జరుగుమల్లి మండలం చతుకుపాడు లోని ఇసుక డంప్ నుండి ప్రభుత్వం నిర్ణయించిన ధర మేరకు తీసుకు వెళ్ళాలి. ఇసుకడంప్ ఒకటే కావడం తో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఆసరా గా చేసుకుని  జరుగుమల్లి కేంద్రంగా చేసుకుని పాలేరు నదీ పరీవాహక ప్రాంతం నుండి అక్రమంగా బరి తెగించి ట్రాక్టర్ లద్వారా ఇసుక తరలింపు చేస్తున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కొండపి నియోజకవర్గం జార్లపాలెం ప్రాంతం లో పర్యటిస్తున్న సమయంలో జరుగుమల్లి మండలం లో ఇసుక అక్రమ రవాణా దారులు బరితెగించి తరలిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ ద్వారా  తర లిస్తుండగా గ్రామ రెవెన్యూ అధికారి లక్ష్మీ పట్టుకుని  జరుగుమల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించి కేసు నమోదు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వైద్య అధికారికి తీవ్ర గాయాలు



అగ్ని న్యూస్, గిద్దలూరు :  రాచర్ల మండలం చెర్లోపల్లి గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలాలలో బోల్తా పడింది. ఈ సంఘటనలో గిద్దలూరు కు చెందిన వైద్యుడు రంగారావు అనే తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ రంగారావు ను గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. రంగారావు ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారిగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో విధులు నిర్వహిస్తున్నట్లుగా పోలీసులు వెల్లడించారు. జరిగిన రోడ్డు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు కసరత్తు



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు లో అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు కసరత్తు ప్రారంభించారు. శుక్రవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు  సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి,స్థానిక టిడిపి నాయకులు అన్న క్యాంటీన్ ని  పరిశీలించారు.ఆగస్టు 15వ తేదీ నుంచి అన్న క్యాంటీన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అన్నా క్యాంటీన్ భవనానికి మరమ్మత్తులు చేయడంతో పాటు ఆగస్టు 15 కి భవనాన్ని సిద్ధం చేయనున్నారు.

## యం పి విజయ సాయి రెడ్డి పై చర్యలు తీసుకోవాలి




అగ్ని న్యూస్, గిద్దలూరు:రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి జర్నలిస్టులు,మీడియా సంస్థల యాజమాన్యాలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గిద్దలూరు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నిరసన ర్యాలీ చేపట్టి తహసిల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దారు కు వినతి పత్రం అందజేశారు. ఎంపీ విజయసాయి రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. అనంతరం గిద్దలూరు సిఐ వీర సోమయ్య కు జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ విజయసాయి రెడ్డి పై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు నాయకులు మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన ఎంపీ స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి దిగజారి స్థాయిని మరిచి బజారు మనిషిలా జర్నలిస్టులు, మీడియా సంస్థల యాజమాన్యాలపై విషం కక్కుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా బహిరంగంగా దుర్భాషలాడడం తగదన్నారు. ఇటువంటి వ్యక్తి ఎంపీగా ఉండడానికి అనర్హుడు అన్నారు. విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## భీమవరం టీ టైమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే తమ్ముడు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని క్లబ్ రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ సమీపంలో పట్టణానికి చెందిన గుర్రపుశాల రాజు నూతనంగా ఏర్పాటు చేసిన భీమవరం టీ టైమ్ ను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## అమ్మవారికి ఒడి బియ్యపు సారె కార్యక్రమం





అగ్ని న్యూస్, మార్కాపురం: ఆషాఢ శుద్ధ త్రయోదశి,శుక్రవారం పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి (శివాలయం) లో వేంచేసియున్న శ్రీ జగదాంబ, జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి, ఆనంద రామాలయం లో ఉన్న సీతా దేవి అమ్మవారికి శివాలయం వీధి శ్రీ జగదాంబ అమ్మవారి భక్తబృందం ఆధ్వర్యంలో ఆషాఢ పట్టి (వడి బియ్యపు సారే) అందజేశారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు.అనంతరం మహిళా భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ సారే ను సమర్పించారు.

## పల్లా శ్రీనివాసరావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన దూదేకుల మస్తానయ్య



అగ్ని న్యూస్, మార్కాపురం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును శుక్రవారం దూదేకుల మస్తానయ్య ఆత్మీయంగా కలిసి నూతన ప్రభుత్వ ఏర్పాటు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాల దుశాలువతో సత్కరించారు.అనంతరం పార్టీకార్యాలయంలోనే రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి టి.డి.జనార్దన్ ను కూడా కలిశారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ ఆయన ముఖ్య అనుచరునిగా,శిష్యునిగా కొనసాగుతున్నానని వారికి తెలిపారు.ఈకార్యక్రమంలో దూదేకుల గురవయ్య, గంజి వెంకటేశ్వరరెడ్డి, దూదేకుల పేరయ్య, డి.మస్తాన్, డి.కాసిం, అల్లూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్య కెరియర్ ఎడ్యుకేషన్ పై విద్యార్థులకు సదస్సు

- ముఖ్య అతిథి గా హాజరైన తర్లుపాడు డాక్టర్ సోని




అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ విద్యార్థులకు కెరియర్ ఏడ్యుకేషనల్ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తర్లుపాడు వైద్యాధికారి డాక్టర్ సోని విచ్చేసి విద్యార్థులకు వైద్య రంగం గురించి వైద్య రంగ సేవలతో పాటు వైద్య రంగం లో విద్యార్థులు ఎలా రాణించాలి వాటి ప్రవేశాలు ఎలానో విద్యార్థులకు క్లుప్తంగా వివరించి చైతన్య పరిచారు. అనంతరం డాక్టర్ సోని,ఏ యన్ యమ్ నాగేశ్వరమ్మను ఉపాధ్యాయులు శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఆదిలక్ష్మి, ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

20 శనివారం , జులై 2024

## జిల్లా ఎస్పీ దామోదర్ ను కలిసిన ఏపియుడబ్ల్యుజె ప్రతినిధులు




అగ్ని న్యూస్,ఒంగోలు: జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏ ఆర్ దామోదర్ ను శుక్రవారం ఉదయం జిల్లా పోలీసు శాఖ కార్యాలయంలో ఏపీయుడబ్లుజె జిల్లా కమిటీ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను మెరుగుపరచేందుకు తమవంతు సహకారాన్ని అందించడం జరుగుతుందని,అలాగే విధినిర్వహణలో జర్నలిస్టులకు కూడా పోలీసు శాఖ సహకరించాలని యూనియన్ నాయకులు కోరగా, అందుకు స్పందించిన ఎస్పీ తప్పకుండా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ దామోదర్ ను కలిసిన వారిలో ఏపీయుడబ్లుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. సురేష్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి సురేష్ కుమార్ ,యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, జిల్లా కార్యదర్శి డి. కనకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మారెళ్ళ మురళీ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బి.వెంకట రావు,కార్యదర్శి ఇ.శంకర్, కోశాధికారి జయరాం, ఐజేయు సభ్యులు కె.శ్రీనివాస్, యూనియన్ నాయకులు భేతాళము శ్రీనివాసు,పగడాల శ్రీనివాసరావు, ఇఫ్తేకర్ భాష తదితరులు ఉన్నారు.

## ఎంపీ మాగుంట ను కలిసిన కందుల విఘ్నేష్ రెడ్డి



అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసరెడ్డి తో మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తనయుడు యువ నాయకులకు కందుల విఘ్నేష్ రెడ్డి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాగుంట,కందుల నారాయణరెడ్డి ఆరోగ్యం గురించి విచారించారు.



## భారతదేశ కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం

- శివసేవక్ మహాత్మ వైష్ణోందాస్ శివకరణ్

అగ్ని న్యూస్,గిద్దలూరు: భారతదేశ కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శమని శివసేవక్ మహాత్మ వైష్ణోందాస్ శివకరణ్ అన్నారు.2022 మార్చి 25న మహారాష్ట్రలో ఫతేపూర్ జిల్లా కరోలి గ్రామం నుండి తల్లిదండ్రులు గ్రామస్తుల ఆశీర్వాదంతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేయాలని సంకల్పంతో ఇప్పటివరకు 15000 కిలోమీటర్లు చెప్పులు లేకుండా పాదయాత్ర చేస్తూ శుక్రవారం గిద్దలూరుకు చేరుకోగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ సంఘసేవకులు బి యస్ నారాయణరెడ్డి పట్టణం లోకి స్వాగతించి అనంతరం రామకృష్ణ ధ్యాన మందిరంకు తీసుకు వెళ్ళారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శమైన భారత దేశ కుటుంబ వ్యవస్థ సన్నగిల్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం యువతకు ఉందన్నారు.దేశం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు దేశం కోసం శ్రమించే ఆర్మీ జవానులు కోసం రైతులు సాదు సత్పురుషులు నిరంతర దేశ సేవలో ఉన్న సంఘ సేవకులు, బ్రహ్మచారులు,ప్రజలు బాగుండాలని అలాగే అమరులైన వారికోసం దారి వెంట మొక్కలు నాటుతూ భజనలు ప్రసంగాలు చేస్తూ వెళ్తున్నామన్నారు. వ్యసనాలకు అలవాటుపడ్డ యువతకు విముక్తి కల్పించి దేశ ప్రయోజనాల కోసం వారిని తయారు చేయడం, అభద్రతా భావంలో ఉన్నవారికి ధైర్యం చెప్పడం సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా భారతదేశంలో పుట్టిన ప్రతి బిడ్డ దేశం కోసం సేవ చేయాలన్నారు. ఇప్పటి దాకా ప్రజలు ఆర్థిక సహాయాలు, సత్కారాలు భోజనాలు ఇబ్బందికర పరిస్థితులలో వసతులు కల్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కడప మార్గంలో తిరుపతి వెళ్లి అక్కడి నుండి కన్యాకుమారి వరకు వెళ్లాలన్నారు. ప్రజల ఆర్థిక సహాయ సహకారాలతో ఇంతవరకు పాదయాత్ర చేయగలిగానని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. దారి వెంట విశ్వహిందూ పరిషత్ సభ్యులు రాష్ట్రీయ స్వయంసేవక్ సభ్యులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు, సమరసత వారు సంఘసేవకులు, దేశభక్తులు అఖండ గౌరవాన్ని నాకు కల్పించారని ఆ గౌరవాన్ని వారిని ఎన్నటికీ మరువలేమన్నారు.

## ఔత్సాహిక ఎస్ హెచ్ జి సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు




- జాయింట్ మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం

అగ్ని న్యూస్, మార్కాపురం: ఔత్సాహిక స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాల పై అవగాహన కల్పిస్తామని ఎంపీడీవో తోట చందన తెలిపారు.వ్యాపారవేత్తలుగా మారడానికి సిద్ధంగా ఉన్న మరియు కుట్టు, ఎంబ్రాయిడరీ వంటి ఏవైనా కోర్సులు నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్న మహిళలు యం పి డి ఓ కార్యాలయంలో సంప్రదించవచ్చునని, శిక్షణ కోసం వారి పేర్లు నైపుణ్యాభివృద్ధికి పంపబడతాయని తెలిపారు. స్థానిక యం పి డి ఓ కార్యాలయంలో శుక్రవారం ఎల్ డి యం రమేష్, డి పి యం సుబ్బారావు ఆధ్వర్యంలో జాయింట్ మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్‌డిఎం రమేష్ ప్రభుత్వ పథకాలు, రుణాల లభ్యత గురించి వివరించి ఎస్‌హెచ్‌జిలకు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు టార్గెట్‌లు ఇచ్చారు. మార్కాపూర్ మండలంలో 1-5 లక్షల రుణాలు 225 ఇవ్వాల్సి ఉండగా 5 లక్షల రుణాలు 25 ఇవ్వాల్సి ఉందని డీపీఎం సుబ్బారావు బ్యాంకర్లతో సమీక్షించారు. ఈ సమావేశంలో కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ మజ్జి, ఇతర బ్యాంకు మేనేజర్లు, ఏపీఎం, సీసీలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ మాధవరావు



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: మండల ఎస్సై మాధవరావు శుక్రవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనచోదకులు, వాహనాలు ఆపి ఎక్కడ తనిఖీ చేస్తారో, కేసులు నమోదు చేస్తారో అని భయపడి వెనక్కి వెళ్ళిపోతున్న వైనం కనిపిస్తుంది సరైన పత్రాలు లేని వాహనాలు తనిఖీ చేసి కేసులు నమోదు చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,సరైన పత్రాలు లేని వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వాడైనా సరే ఉపేక్షించేది లేదని వాహనదారులను ఎస్.ఐ కే మాధవరావు హెచ్చరించారు.ఈ తనిఖీల్లో  పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలోని డ్రైనేజీ పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలి



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు లోని కొన్ని ప్రాంతాలు చిన్నపాటి వర్షానికి డ్రైనేజ్ సరిగా లేక రోడ్లు, వీధులన్నీ నీటితో నిండిపోయాయి. ఇప్పటికైనా గిద్దలూరు మున్సిపాలిటీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.



## సరైన నివారణ చర్యల తోనే వ్యాధుల కట్టడి సాధ్యం



### - సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ

అగ్ని న్యూస్,గిద్దలూరు: సరైన నివారణ చర్యల తోనే వ్యాధుల కట్టడి సాధ్యమని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ తెలిపారు. పట్టణంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ మాట్లాడుతూ సకాలంలో సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగావ్యాప్తి చెందుతాయని ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షపు నీరును, ఇంట్లో నీటిని ఎక్కువగా నిలువ ఉండకుండా చేయాలని, చేతులు ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వ్యాధులను నివారించవచ్చని జ్వరాల పట్ల అజాగ్రత్త కూడదని తెలిపారు. డయేరియా పట్ల కూడా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని వర్షాకాలంలో చికున్‌గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ప్రజలు సురక్షితంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం ఎక్కువరోజులపాటు ఉంటే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. అవసరమైన మందులను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రంగనాయకులు, సూపర్వైజర్ సుధారాణి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైచర్లోపల్లి గ్రామములో డెంగ్యూ వ్యతిరేకమాసోత్సవ ర్యాలీ



డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: మండలంలోని వై.చర్లోపల్లి గ్రామములో కొర్రపోలు పిహెచ్సి సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం డెంగ్యూ వ్యతిరేక మాసో త్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా డ్రై శుక్రవారం గా కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. దోమలను ఎలా అరికట్టాలో కార్యక్రమములో వివరించి ఎలిమెంటరీ స్కూల్ మరియు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో అనంతరం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లను పిహెచ్సి సిబ్బంది తనిఖీ చేసి తగు జాగ్రత్తలను సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు బట్టల పంపిణీ



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల:సమగ్ర గిరిజనా అబివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో పెద్ద దోర్నాలమండలం ప నుకు మడుగు చెంచు గిరిజన గ్రామంలో బట్టలు పంపిణీ మరియు అన్నదానం కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప జిల్లా ఎక్స్ ఆర్డినెన్సీ కెప్టెన్ రాముడుహాజరైనారు. ఈ కార్యక్రమం సమస్త అధ్యక్షులుఅనుముల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.పణుకు మడుగు గూడెం లో సుమారు 100 మంది గిరిజన మహిళలకు మరియు పురుషులకు అదే విధంగా చిన్న పిల్లలకు అందరికీ బట్టలు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములోఆర్థిక సహాయం చేసి పాల్గొన్నవారు లాయర్ శ్రీనివాస చౌదరి, రమేష్ రెడ్డి, నాగభూషణం, మణికంఠ,వెంకటయ్యగిరిజన చెంచుగూడెం ప్రజలు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల కు చేయూత



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని స్థానిక రాచర్ల రోడ్డులోని మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం స్ప్రింగ్ బోర్డ్ స్కూల్ డైరెక్టర్ చైతన్య తనయుడు మాన్విత్ జన్మదిన వేడుకలను విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. జన్మదినం జరుపు కుంటున్న మాన్విత్ తను దాచుకున్న 4000 రూపాయలను కూడా విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేశాడు. అలాగే 50 కేజీల బియ్యం కూడా ఇచ్చారు.ఈ సందర్భంగా స్ప్రింగ్ బోర్డు డైరెక్టర్ మాట్లాడుతూ ఈ విధంగా పుట్టినరోజు వేడుకలను మానసిక వికలాంగులైన విద్యార్థుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకెళ్లాలని,తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎలాంటి విలువలను మరియు సమాజం పట్ల బాధ్యతను తెలీజేయాలని, మనం చేసే సేవా కార్యక్రమాలు మనకు శ్రీరామరక్షగా ఉంటాయని తెలిపారు.



*... Enter to Learn – Leave to Serve ...*

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**




Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

**ADMISSIONS OPEN 2024-2025**

| INTERMEDIATE | | DEGREE COURSES | | PG COURSES |
|---|---|---|---|---|
| M.P.C | C.E.C | B.Sc | B.C.A | M.Sc |
| Bi.P.C | H.E.C | B.Com | B.A | M.Com |
| M.E.C | M.L.T | | | |




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)